బాల్య వివాహాలతో భవిష్యత్ అంధకారం

ప్రజాశక్తి - అరసవల్లి : బాల్య వివాహాలు సామాజిక శాపమని, వీటి వల్ల బాలికల భవిష్యత్ అంధకారమవుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. నల్సా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక వరం మున్సిపల్ హైస్కూల్‌లో బాల్య వివాహాలపై మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించడంతో పాటు బాలికలకు రక్షణ కల్పించే పలు చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల ఎదురయ్యే ఆరోగ్య చిక్కులను విద్యార్థినులు గుర్తించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జి.ఇందిరా ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు వస్తే మిల్లులు సీజ్

- బిజిలు ఇవ్వలేకపోతే మిల్లులు మూసేయండి
- మూడు డివిజన్లలో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలి
- తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో అదనంగా ధాన్యం తీసుకుంటున్నారని ఫిర్యాదులు వస్తే, ఆ మిల్లులను సీజ్ చేయాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణపై మిల్లర్లతో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళశారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ధాన్యం కొనుగోలులో జిల్లాకు చెడ్డ పేరు వస్తోందని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే సహించబోమని హెచ్చరించారు. జిల్లాలో మొత్తం 269 మిల్లులు ఉండగా, రెండో విడతలో 211 మిల్లులు ఇప్పటికీ బ్యాంకు గ్యారంటీలు ఇవ్వకపోవడమేమిటని అసహనం వ్యక్తం చేశారు. 48 గంటల్లో బిజిలు ఇవ్వకపోతే ధాన్యం ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. వ్యాపారం చేయలేమనుకుంటే మిల్లులు మూసుకోవాలని చెప్పారు. నష్టం వస్తుందనుకుంటే ధాన్యం కొనుగోలు చేయొద్దని, రైతులకు మాత్రం ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు. రైతులకు 24 గంటల్లోపు నగదు చెల్లింపుల కోసం ప్రభుత్వం రూ.12 వేల కోట్లను సిద్ధం చేసిందని, మిల్లర్ల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతోందన్నారు.

తూకంలో మోసాలు చేస్తే కఠిన చర్యలు

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సమయంలో క్వింటాలుకు ఏడు నుంచి ఎనిమిది కేజీల వరకు తరుగు పేరుతో అక్రమంగా తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు మొత్తం వ్యవస్థకే మచ్చ తెస్తాయన్నారు. ధాన్యం సేకరణలో అవకతవకలను అరికట్టేందుకు మూడు డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తూకంలో తేడాలు ఉంటే రైతులు నేరుగా ఆర్‌డిఒ కార్యాలయాల్లోని టోల్‌ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయాలని, 24 గంటల్లో తనిఖీ చేసి తప్పు తేలితే సంబంధిత మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ బ్యాంకు గ్యారంటీల సమర్పణలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, నేరుగా తనను సంప్రదించాలని మిల్లర్లకు సూచించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ కొన్ని మండలాల నుంచి ఇంకా గ్యారంటీలు రాకపోవడాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బోయిన రమేష్ మాట్లాడుతూ పదేళ్లుగా జిల్లాలో సుమారు రూ.400 కోట్ల విలువైన బ్యాంకు గ్యారంటీలు ఇస్తున్నామని, ఒక్కసారిగా వాటిని పెంచడం కొంత ఇబ్బందిగా ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు పౌరసరఫరాల శాఖ ఎమ్‌డితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. 1:3 గ్యారంటీలను పెంచేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, ఆర్‌డిఒ కె.సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శాసనపురి మురళీకృష్ణ, తంగుడు నాగేశ్వరరావు, చైతన్య ప్రభు, లాడే రమేష్, మాజీ అధ్యక్షులు వాసు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లంకా దినకర్

స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో ముందుండాలి

- భవిష్యత్ అవసరాలకు సురక్షిత తాగునీరు
- 20 సూత్రాల కార్యక్రమల అమలు చైర్మన్ లంకా దినకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

పథకాల స్ఫూర్తిని పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రధానమని, ఈ నేపథ్యంలో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలు కావాలని అధికారులకు 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి 'విబి-జి రామ్ జి', వైద్యారోగ్య, విద్యకు సంబందించిన పథకాలు, అమృత్ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్, పిఎం సూర్యఘర్ తదితర పథకాలపై ఆయా శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2019-24 మధ్య ఉపాధి హామీ పనులు మెటీరియల్ కాంపోనెంట్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం, నష్టపోయిన నిధులు లెక్కలను లంకా దినకర్ వివరించారు. కొత్తగా 'విబి-జి రామ్ జి' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, దీని కింద అత్యధిక నిధులు జిల్లాకు తేవడానికి ప్రణాళికలు రచించాలని సూచించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద మొదటి కాన్పు సమయంలో రూ.ఐదు వేలు రెండు వాయిదాల్లో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కాన్పు అయితే మరో రూ.వెయ్యి కలిపి మొత్తం రూ.6 వేలు, రెండో కాన్పులో ఆడ శిశువుకు జన్మనిస్తే రూ.6 వేలు ప్రోత్సాహకంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య రక్షణ కోసం సమన్వయ శాఖల సమష్టి కషి అవసరమని దినకర్ పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్యయోజన, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జిల్లాలో 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రూ.380 కోట్ల ఖర్చుతో 2.11 లక్షల మందికి వైద్య సేవలు అందాయన్నారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మెటీరియల్ కాంపొనెంట్, నిధులు వినియోగం బిల్లులు చెల్లింపులపై వివరించారు. జిల్లాలో ఉపాధి హామీ నిధుల వినియోగం, పలు పథకాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, పురోగతికి అవసరమైన కార్యాచరణపై సూచనలు చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్.ఈశ్వరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత, సిపిఒ లక్ష్మీప్రసన్న, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, డిసిహెచ్ఎస్ కళ్యాణ్‌బాబు, డ్వామా పీడీ లవరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్, ఇపిడిసిఎల్, సమగ్ర శిక్ష, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రిమ్స్ సెక్యూరిటీగార్డుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

సమ్మె నోటీసు అందజేస్తున్న యూనియన్ నాయకులు

రిమ్స్‌లో సెక్యూరిటీగార్డులపై నియంతలా వ్యవహరిస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వైఖరిని రిమ్స్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సెక్యూరిటీగార్డుల అధ్యక్షులు గొల్లపల్లి రాజులు, ప్రధాన కార్యదర్శి బగాది శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి నేపథ్యంలో సమ్మె నోటీసును రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ ఎల్.ప్రసన్నకుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. జిఒ ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఏడు నెలలుగా జిల్లా ఉన్నతాధికారులకు, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కనీసం శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యానికి జిల్లా అన్నా, జిల్లా ప్రజాప్రతినిధులన్నా కనీస గౌరవ మర్యాదలు లేవన్నారు. యాజమాన్యం తమను బలవంతంగా సమ్మెలోకి నెడుతోందన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు లేకపోయినా డ్యూటీలు చేస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన జిఒ ప్రకారం రూ.18,600 ఇవ్వాలని ఏడు నెలలుగా పోరాటం చేస్తుంటే, సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం మొండివైఖరి అవలంభిస్తోందన్నారు. పండగ సమయంలోనూ వేతనాలు లేకుండా బతుకున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితుల్లో సమ్మె నోటీసు ఇస్తున్నామని, 14 రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ఏ రోజు అయినా సమ్మెలోకి వెళ్తామన్నారు. కార్యక్రమంలో తణుకు సంతోషి, రాంబిల్లి బండారి, దుర్గాసి గణేష్, మామిడి సూర్యనారాయణ, సతివాడ రాజేంద్రప్రసాద్, మిర్తిపాటి హైమారావు, దామోదర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న 104 ఉద్యోగులు

104 ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

భవ్య యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా 104 వాహనాల ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని 104 ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ వద్ద 104 ఉద్యోగులు మంగళవారం ధర్నా చేశారు. సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 19 నుంచి పలుమార్లు నోటీసులు అందించినా యాజమాన్యం స్పందించలేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలను సవరించి, పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తొలగించిన క్యాజువల్ లీవ్‌లను పునరుద్ధరించి, అన్ని ప్రభుత్వ సెలవులు 104 ఉద్యోగులకు వర్తింపజేయాలని కోరారు. తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలన్నారు. 104లో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న డ్రైవర్లకు వేతన శ్లాబు అమలుకు చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల నియామక పత్రాలు తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. పే-స్లిప్పు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నాలో యూనియన్ నాయకులు ఎ.వి నాగేశ్వరరావు, వి.ఆర్ ఫణికుమార్, రాంబాబు, చల్లా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నా వ్యాఖ్యలను వక్రీకరించారు

- తమ్మినేనితో అనుబంధం విడదీయలేనిది
- వైసిపి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

ప్రజాశక్తి - నరసన్నపేట

టెక్కలిలో ఇటీవల నిర్వహించిన సమావేశంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తానేం మాట్లాడినా అందులో వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. పార్టీ కోసం పనిచేసే ఒక నిరంతర సైనికుడిగా, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నానని చెప్పారు. సీతారాం సభాపతిగా ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన్ను తాను ఆప్యాయంగా బావ అని పిలుస్తానని, తమ రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా అవినాభావ స్నేహ సంబంధాలు ఉన్నాయన్నారు. ఆయనంటే తనకు ఎంతో గౌరవమని, అటువంటి వ్యక్తిని తక్కువ చేసే ఉద్దేశం తనకు ఎప్పుడూ ఉండదని తెలిపారు.

టెక్కలిలో ఇటీవల తాను మాట్లాడిన మాటల వెనుక ఎవరినైనా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం లేదని, సామాజిక తరగతులను రెచ్చగొట్టడం తన అభిమతం కాదని స్పష్టం చేశారు. ఒకవేళ తన మాటలు ఎవరినైనా ఇబ్బంది పెట్టి ఉంటే వాటిని తప్పుగా భావించవద్దని కోరారు. టికెట్ల కేటాయింపు, పదవుల మార్పు అనేది పూర్తిగా జగన్మోహన్ రెడ్డి పరిధిలోని అంశమన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షునిగా పార్టీ బలోపేతం కోసమే తాను మాట్లాడానని తెలిపారు. పార్టీ శ్రేణులు ఇటువంటి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు.

26న రథసప్తమి ఏర్పాట్లపై సమావేశం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అరసవల్లి ఆలయంలో నిర్వహించే రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై సూచనలు, సలహాల స్వీకరణపై ఈనెల 26వ తేదీన జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జనవరి 25న రథసప్తమి పండగను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించేందుకు సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆలయ సంప్రదాయాలు తెలిసిన పెద్దలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంఘాలు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, రవాణా రంగాల ప్రతినిధులతో పాటు సామాన్య భక్తులు కూడా హాజరై తమ సలహాలు అందజేయవచ్చని సూచించారు. ముఖ్యంగా ఉత్సవాల నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణపై ఎవరైనా సూచనలు చేయొచ్చని, వాటిని నిశితంగా పరిశీలించి తుది నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, అరసవల్లి ఆలయ ఇఒ, ప్రధాన అర్చకులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు పాల్గొనాలని ఆదేశించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్

ప్రజాశక్తి - ఆమదాలవలస

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి టిడిపి జెండాను ఎగురవేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ పిలుపునిచ్చారు. బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిడిపి జిల్లా సాధికార కమిటీ సభ్యుడు నాగళ్ళ మురళీధర్ ఆధ్వర్యాన మున్సిపాల్టీ పరిధిలోని 10, 11 వార్డులకు చెందిన టిడిపి నాయకులు రమేష్‌ను ఆయన నివాసంలో మంగళవారం కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిస్వార్థంగా కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు, పదవులు లభిస్తాయన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉండి సమస్యలపై పోరాడాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి కీలకమని, ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా టిడిపి శక్తిని మరోసారి నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రమేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

మహిళా కళాశాలలో 80.71 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థినులు 80.71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో ఐదో సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. అందులో బిఎ 87.50 శాతం, బికాం 68.22 శాతం, బిఎస్‌సి విద్యార్థినులు 83.87 శాతం ఫలితాలు సాధించారని వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులు, అందుకు కృషి చేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థినులు మరింత మెరుగైన ఉత్తీర్ణతా శాతం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.చిన్నారావు, అకడమిక్ కోఆర్డినేటర్ కె.మౌనిక, ఐక్యుఎసి కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.ఎస్ కనకదుర్గ, వై.ప్రశాంతి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు జి.శశికాంత్, పి.సంతోష్, బి.శ్రావణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

26న 'మీ చేతికి మీ భూమి' ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

'మీ చేతికి.. మీ భూమి 22ఎ భూస్వేచ్ఛ' పేరుతో ఈనెల 26న నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నిషేధిత భూముల విషయమై ఎవరైనా విజ్ఞాపనలు చేసుకోవచ్చని, సంబంధిత అర్జీలను రెవెన్యూ అధికారులు పరిశీలించి బాధిత వర్గాలకు పూర్తి న్యాయం చేస్తారని వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఇప్పటికే 22-ఎ జాబితాలో నిషేధిత భూముల విషయమై కేబినెట్‌లో చర్చించినట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా భూ స్వేచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం భూముల రీ సర్వే పేరిట రికార్డులన్నింటినీ అస్తవ్యస్తం చేసిందన్నారు. వాటిని గాడిలో పెట్టేందుకు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు, రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అర్హత ఉండి, గత పాలకుల తప్పిదం కారణంగా 22-ఎ జాబితాలోకి చేరిన భూముల విషయమై తమ దృష్టికి తీసుకొస్తే, సంబంధిత చర్యలను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం దక్కేలా చేస్తామన్నారు. 22-ఎ, 22-1 ఎ, 22-1 బి, 22-1 సి, 22-1 డి జాబితాలో గత పాలకుల తప్పిదం కారణంగా ఎవరైనా చేరిపోయి ఉంటే, రెవెన్యూ అధికారులు నిర్వహించే భూ స్వేచ్ఛ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోజు జిల్లావ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్‌డిఒలు, అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు హాజరవుతారని తెలిపారు.

రికార్డులు తారుమారు చేసిన అధికారులపై కఠిన చర్యలు

గత ప్రభుత్వ హయాంలో తప్పుడు పత్రాలు సృష్టించి రూ.కోట్ల విలువైన భూమిని అన్యాయంగా దోచుకుని, తమ స్వాధీనం చేసుకున్నారని వీటిపై యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకొని తిరిగి స్వాధీనం చేసుకునే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు ఇకపై అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిదీ అని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనల్లో గత పాలకుల అండతో రికార్డులు తారుమారు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టెక్కలి నియోజకవర్గ కేంద్రంలో రైతుబజారు, సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమణలకు గురిచేశారని, వాటినీ స్వాధీనం చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి భూముల ఆక్రమణలపై సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఆక్రమణకు గురైన స్వర్ణకారుల సంఘానికి స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో టెక్కలి, పలాస, శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ల అధికారులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE (MOBILE) SRIKAKULAM.
OS No .522/2024

Between:
Gudla Srikanth ......plaintiff
And
VysyaRaju Satyanarayana & another .....Defendants
To
D-1: Vysyaraju Satyanarayana, S/o Mutyala Raju, Dr. No. 10-2-88, Market. Road Srikakulam Town and Dist.
R-2: Vysya Raju Ramya, W/o Satyanarayana --rest do--

పై నెంబర్ దావాను వాది మీరు వారి వద్ద తీసుకున్న రుణం వసూలు నిమిత్తం వేసి ఉన్నారు. పై నెంబర్ దావా **తే 05-01-2026 దీన వాయిదా అయి ఉన్నది.** కావున పైన తెలిపిన కోర్టులో **తేదీ 5-1-2026 దీన ఉదయం 10:30** ని॥లకు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను లేని పక్షంలో మిమ్మల్ని Ex parte చేసి మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

గుడ్ల శంకరరావు
న్యాయవాది,శ్రీకాకుళం,
ఫోన్: 8639952743, 9247626633.

IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE (MOBILE) SRIKAKULAM.
IA:192/2024 in O.S:522/2024

Between:
Gudla Srikanth ......Petitioner/Plaintiff
And
VysyaRaju Satyanarayana & another ......Respondents/Defendants
To,
R-1: Vysyaraju Satyanarayana, S/o Mutyala Raju, Dr. No. 10-2-88, Market. Road Srikakulam Town and Dist.
R-2: Vysya Raju Ramya, W/o Satyanarayana --rest do--

పై నెంబరు దావాలో మీ తాలూకా ఇంటి ఆస్తిని జప్తు చేయమని కోరుచూ I.A.No. 192/2024 పిటిషను వేసి యున్నారు. సదరు పిటిషనులో **తే. 05-01-2026 దీకి** మీకు నోటీసు నిమిత్తము కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున పైన తెలిపిన కోర్టులో **తే.05-01-2026 దీన ఉదయం గం. 10.30 ని॥** లకు మీరు స్వయముగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను లేని పక్షములో మిమ్మల్ని Ex parte చేసి మీ పరోక్షమున పిటిషను తీర్మానించబడును.

గుడ్ల శంకరరావు
న్యాయవాది,శ్రీకాకుళం,
ఫోన్: 8639952743, 9247626633.

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE SRIKAKULAM.
O.S:371/2025

Between:-
Union Bank of India, Balaga Branch, Srikakulam rep.by its Branch manager ....Plaintiff
And:-
Sri Gupta Medical & General Stores rep.by its Prop.Vysyaraju Venkata Krishnam Raju .....Defendant
To,
Defendant:-
Vysyaraju Venkata Krishnam Raju, S/o. Nagabhushana Raju, Prop. Sri Gupta Medical & General Stores, MIG-142, APHB Colony, Srikakulam Town & District.

పై నెంబరు దావాను వాది బ్యాంకు వారు మీరు వారి వద్ద తీసుకున్న రుణం వసూలు నిమిత్తం వేసి యున్నారు. పై నెంబరు దావా తే **02-01-2026 దీకి మీ హాజరు నిమిత్తము వాయిదా అయి ఉన్నది.** కావున పైన తెలిపిన కోర్టు లో **తే 02-01-2026 దీన ఉదయం గం.10.30. ని॥ లకు** మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. లేని పక్షములో మిమ్మల్ని Ex parte చేసి మీ పరోక్షమున కేసు తీర్మానించ బడును .
(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

గుడ్ల శంకరరావు
న్యాయవాది,శ్రీకాకుళం,
ఫోన్: 8639952743, 9247626633.

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
E.P. No.33/2023 in A.A. No.451/2021

Between:
M/s. Shriram Transport Finance Company Ltd., Narasannapeta Branch, Rep. by its Power of Attorney Holder Sri. Bonu Venkata Ravi Sankar. ......DHR
And:
1. Simma Govinda Rao
2. Naru Gopi ....JDRs

To
1. Simma Govinda Rao, s/o Jagannadham, Hindu, aged 34 years, H.No.2-42A, Gatlapadu Village, Peddabammidi Post, Kotabommali Mandal, Srikakulam District.
2. Naru Gopi, S/o Appa Rao, Hindu, aged 38 years, Gatlapadu Village, Peddabammidi Post, Kotabommali Mandal, Srikakulam District

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై నెంబరు అవార్డు సొమ్ము రాబట్టే నిమిత్తము శ్రీ రామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నరసన్నపేట శాఖ వారు ఇ.పి. అమలు పరచి యున్నారు. పై కోర్టువారు అమలు నిమిత్తం దిగువ షెడ్యూల్ గల ఆస్థిని వేలం వేయడానికి ఆర్డర్ వేసియున్నారు. కావున దిగువ గల షెడ్యూల్ ఆస్తినకు బహిరంగముగా వేలం వేయబడును పై కోర్టులో **తేది 05-01-2026 ఉ॥ 10-30 నిమిషాల నుండి సా॥ 5-00 గంటల** మధ్యకాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున ఆసక్తిగల ఆసాములు బహిరంగముగా వేలంలో పాల్గొనబచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY OF JDR-1

ITEM NO.1
District:-Srikakulam, Sub-Division:- Srikakulam, S.R.O.:- Narasannapeta, village:-Gottipalli, Mandal:- Narasannapeta, Plot No.328, Survey No. 11/3, Nature of Property :- Vacant site,Total Extent:-100Sq Yard with following boundaries:
Boundaries
EAST:- Vacant site of Plot No.327 of Talla Venkata Nageswara Rao **WEST:-** Vacant site of Plot No.329 of Tankala Sankara Rao **SOUTH:-** Lay Out Road, **NORTH:-** Vacant site of Plot No.301 of Kuddada Ramakumari

ITEM No.2
District:- Srikakulam, Sub-Division:- Srikakulam, S.R.O.:- Narasannapeta, village:-Vandrada Mandal:- Kotabommali, Nature of Property :- Vacant site, Survey No. 85/4A, Total Extent:- 823.3 Sq Yard with following boundaries:
Boundaries :
EAST: Z.P Road, **WEST:-** Water Canal **SOUTH:-** Road, **NORTH:-** Site of Simma Ramakrishna.

Sakalabhaktula Sai Kishore
Advocate,
SRIKAKULAM-532 001,
Cell No.9966493508.

ఇంటింటా సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

చిగురువలసలో ఇంటింటా వైద్య పరీక్షలు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని చిగురువలసలో అతిసారం ప్రబలిన ఘటనపై స్పందించిన వైద్య యంత్రాంగం క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టింది. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాహితీ ప్రియదర్శిని ఆధ్వర్యాన మంగళవారం చిగురువలసలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. అతిసారం వ్యాప్తి చెందుతూ పలువురు అనారోగ్యానికి గురవుతున్నారని చిగురువలసలో ప్రబలిన డయేరియా అనే శీర్షికతో ఈ నెల 23న 'ప్రజాశక్తి'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు వైద్య సిబ్బందితో పాటు ఎంపిడిఒ ఎం.పావని, ఇఒపిఆర్‌డి బి.రామారావు చిగురువలసకు చేరుకుని గ్రామ సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అతిసారంతో బాధపడుతున్న రోగులకు డాక్టర్ సాహితీ ప్రియదర్శిని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే సిహెచ్ఒ మోహనరావు పర్యవేక్షణలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి డయేరియా వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆరోగ్య నియమాలను గ్రామస్తులకు వివరించారు. అలాగే ఎంపిడిఒ ఆధ్వర్యాన గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. తాగునీటి వసతుల వద్ద క్లోరినేషన్ నిర్వహించి వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అతిసారం పూర్తిగా అదుపులో తీసుకొచ్చామన్నారు. వైద్య శిబిరంలో మొత్తం 56 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించామని తెలిపారు.

స్టడీ మెటీరియల్స్‌తో విద్యార్థులు

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని పల్లిసారథి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గున్న జయప్రద, మధుసూదనరావులు యుటిఎఫ్ ప్రచురించిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులకు మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్స్ మంచి మార్కులు పొందడానికి సహకరిస్తుందని అన్నారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశలో పదో తరగతి జీవితాన్ని మలుపు తిప్పేదని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదివితే తప్పనిసరిగా విజయం సాధించగలరని తెలిపారు. సర్పంచ్ బత్తిన కుసుమ హేమంతరావు, ఎస్ఎంసి చైర్పర్సన్ దున్న కవిత, వైస్ చైర్‌పర్సన్ టి.లక్ష్మణరావులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసి పిల్లల విద్యాభివృద్ధికి సహకరించినందుకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు గుంట కోదండరావు, ఉపాధ్యాయులు ఎస్.పాపారావు, బి.అన్నపూర్ణ, ఎన్.విష్ణుమూర్తి, ఎం.హరనాథ్, కె.నాగభూషణ్, టి.శివాజీ, ఆర్.రాకేష్ పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

కవిటి : రైతు ఆవశ్యకతను వివరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- కవిటి

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జాడుపూడి ఆర్‌సిఎస్‌లోని శ్రీవిజేత స్కూల్‌లో ప్రస్తుత పరిస్థితుల్లో రైతు ఆవశ్యకత వివరించారు. మట్టిని నమ్మి, చెమటను చిందించి, మొలకను ప్రాణంగా చూసే రైతు గొప్పతనాన్ని విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పి.రాంకుమార్, బి.విజయభాస్కర్ మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముకని అన్నారు. విద్యార్థులు రైతులపై కవితలు, ప్రసంగాలు చేసి అన్నదాతకు అక్షర నీరాజనం అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, రమ్యశ్రీ, అనిత, ప్రియాంక, జ్యోతి, జి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.

అరసవల్లి : స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పోలినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ప్రదీప్, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శశిభూషణం, బోటనీ హెచ్ఒడి బి.చంద్ర, అధ్యాపకులు ఆర్.ప్రమీల, అన్నపు వైష్ణవి పాల్గొన్నారు.

జి.సిగడాం రూరల్ : మండలంలోని పాలఖండ్యాంలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు, సమన్వయకర్తలు దేబార్కి సూర్యనారాయణ, మెట్ట రాజు, జాడ రామారావు పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని దబ్బపాడులో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు.

లావేరు : లావేరులో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పొలాల్లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన రైతులతోనే కేక్ కట్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి యినపకుర్తి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాత్రి అనక పగలు అనక నిత్యం శ్రమ పడి వ్యవసాయం చేసి పట్టెడు అన్నం పెడుతున్న రైతన్నలకు ప్రతి మనిషీ రుణపడి ఉంటామని అన్నారు. సైనికులు వారి ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో మన రక్షణ కోసం త్యాగాలు చేస్తుంటే... రైతన్నలు కడుపుకు పట్టెడన్నం పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్.సాయిధర్మ, రైతులు కోల కృష్ణ, రౌతు దుర్గారావు, లంకలపల్లి శంకరరావు, ఎల్.గోవిందమ్మ, సత్తిబాబు పాల్గొన్నారు.

రణస్థలం : మండలంలోని వెంకటేశ్వర కాలనీలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు సమన్వయ కర్తలు ఎస్.వి.నారాయణరావు, డి.సూర్యనారాయణ, పి.రమణ పాల్గొన్నారు.

లావేరు : కేక్ కట్ చేస్తున్న రైతులు

బూర్జ : అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నాణ్యతకు తిలోదకాలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

రహదారుల మరమ్మతుల పేరుతో ప్రభుత్వ నిధులు దోచుకునే దందా రోడ్లు భవనాలు శాఖలో యథేచ్ఛగా కొనసాగుతున్నదని పలువురు చర్చించుకుంటున్నారు. రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రభుత్వం నుంచి అధిక మొత్తంలో నిధులు తీసుకొచ్చారు. సక్రమంగా వినియోగించాల్సిన రహదారులశాఖ అధికారులు నిబంధనలు నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలలోకి వెళ్తే... బొడ్డేపల్లిపేట నుంచి తిమ్మాపురం వరకు రహదారి మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయి. పనులు చేపడుతున్నారు. ఈ పనుల్లో నాణ్యత నాశిరకంగా సాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారుల శాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా పనులు చేపడుతుండడంతో నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. రహదారుల శాఖ అధికారికి చెందిన బంధువులే కాంట్రాక్టర్లుగా మారి పనులు దక్కించుకున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం - పాలకొండ రహదారిపై వాహనాల రద్దీ పెరిగి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, నాణ్యత లేని మరమ్మతులు వల్ల ఏ క్షణాన ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తాత్కాలిక మరమ్మతులు ఎన్నాళ్లు నిలుస్తాయోనన్న అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. రహదారుల అభివృద్ధి పేరిట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ అడ్డగోలు పనులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నాణ్యత లోపించిన రోడ్డు పనులు

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గంలో కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఎఎంసి కార్యాలయంలో మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ, పలాస యార్డు పద్మనాభపురం శివాజీనగర్ కాలనీకి వెళ్లే దారిలో 5 సెంట్లు మార్కెట్ కమిటీ స్థలం కేటాయించామన్నారు. దానికి సంబంధించిన డబ్బులను మున్సిపాలిటీ చెల్లించాలని తీర్మానం చేశారు. రైతులు, వ్యాపారులు ఇబ్బందులు దృశ్యా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. మందస మండలం దామోదర్ సాగర్ ఆయకట్టు సుమారు 250 హెక్టార్ల విస్తీర్ణం ఉన్న భూమికి సాగునీరు అందించేందుకు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గౌతు శిరీషకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రీ ఫార్మర్ ఎకనామిక్ టైమ్స్ అవార్డ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఎంసి కార్యదర్శి ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలకు కృషి

టెక్కలి : పదో తరగతి ఫలితాలు మెరుగుకు కృషి చేయాలని ఎంఇఒ దల్లి తులసీరావురెడ్డి అన్నారు. మండలంలోని బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికపై అమలు తీరుపై ప్రధానోపాధ్యాయులు పూజారి హరిప్రసన్నతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక అమలు, విద్యార్థుల అవగాహన వంటి విషయాలపై సమీక్షించారు. వీరితో పాటు ఉపాధ్యాయులు కోమలి రాజేశ్వరి, ఖగేష్ తదితరులు పాల్గొన్నారు.

నందిగాం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు వంద రోజుల ప్రణాళికని అవగాహనతో అమలు చేసుకోవాలని ఎంఇఒ అన్నపురం చిన్నారావు అన్నారు. మండలంలోని లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తరగతుల నిర్వహణపై ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావుతో సమీక్షించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తరగతుల నిర్వహణ, భోజన పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు ఉపాధ్యాయులు బెందాళం రత్నం, యాగటి త్రినాథరావు, ప్రియదర్శిని, గోవిందరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోటబొమ్మాళి: శ్రీకాకుళం బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్పో ఎగ్జిబిషన్ కెరీర్ వృత్తుల వస్త్రధారణ పోటీలో కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పంగ హారిక జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. విజయవాడలో త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటుంది. అలాగే తృతీయ, ద్వితీయ బహుమ తులు జ్ఞానశ్రీ, ప్రియాంక, అక్షయలు గెలుపొందారు. డిఇఒ ఎ.రవిబాబు, సమగ్ర శిక్షా అభియాన్ ఎఎంఒ సుధాకర్‌లు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న షణ్ముఖరావు మాస్టారును అభినందించారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం జె.గోవిందరావు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

హమాలీ మృతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

తారకేశ్వరరావు (ఫైల్)

మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు పాత ఆమదాలవలసకు చెందిన పల్లి తారకేశ్వరరావు (36) హమాలీ మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా గంగాపురం పంచాయతీ హిందూపురం కూడలి వద్ద మంగళవారం తెల్లవారుజామున వెళ్తున్న లారీపై నుంచి కిందకు జారిపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఆమదాలవలస పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న విశాఖ డైరీ తౌడు ఫ్యాక్టరీ నుంచి మన్యం జిల్లాలోని పలు విశాఖ డైరీ కేంద్రాలకు తౌడు సరఫరా అవుతూ ఉంటుంది. ఈ ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. హమాలీ కూలి పనిచేస్తూ వచ్చిన డబ్బులతో భార్య పుష్పావతి, కుమారుడు తరుణ్ కుమార్, కుమార్తె జాహ్నవిని పోషిస్తున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- రణస్థలం

జె.ఆర్.పురం పోలీసు స్టేషన్ పరిధిలోని పైడిభీమవరానికి చెందిన సిహెచ్.పురుషోత్తం ఆచారి (52) విరోచనాల మందు, పెంటు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఆచారి గత కొంత కాలంగా గుండెకు సంబంధించిన ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. పూర్తి స్థాయిలో నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాన్ని జిల్లా సర్వజనాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎస్ఐ ఎస్.చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాశీబుగ్గ డిఎస్‌పిగా షేక్ షాహబాజు అహ్మద్

పలాస : కాశీబుగ్గ డిఎస్‌పిగా షేక్ షాహబాజు అహ్మద్‌ను ప్రభుత్వం నియమిస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కాశీబుగ్గ డిఎస్‌పిగా పనిచేసిన వెంకట అప్పారావు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పాడేరు మన్యం జిల్లా నుంచి బదిలీపై కాశీబుగ్గ వస్తున్నారు.

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- అరసవల్లి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ధర్మాన

మందరాడ వేణుగోపాలనాయుడి చరిత్ర పుస్తక రూపంలో 'బంధుత్వాలు, బాంధవ్యాలు' టైటిల్‌తో ఇంటాక్ ప్రతినిధి వావిలాల జగన్నాథ నాయుడు పుస్తకాన్ని రచించారు. దీనిని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆయన నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. బంధుత్వాలు, బాంధవ్యాలు అనే పుస్తకాన్ని ప్రచురించడం ఎంత అభినందనీయమన్నారు. ఇందులో రైతు జన బాంధవ్యుడు, విలువలతో కూడిన ఉత్తమ వ్యక్తిగా, నాయకునిగా పేరు పొందిన వేణుగోపాలనాయుడు చరిత్రను సమగ్రంగా ఉటంకించారు. ప్రతి కుటుంబానికీ ఇటువంటి చారిత్రక పుస్తకం అవసరమని పేర్కొన్నారు.

జాబ్‌మేళాలో పది మంది ఎంపిక

టెక్కలి : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో పది మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ తెలిపారు. కళాశాల జెకెసి ఆధ్వర్యాన చేపట్టిన ఈ జాబ్‌మేళాకు 30 మంది హాజరు కాగా, జిఎంఆర్ రక్ష సెక్యూరిటీ సర్వీసెస్‌కు పది మంది ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత పరిపాలన విభాగపు అధికారి అగ్గాల హనుమంతరావు, కంపెనీ ప్రతినిధులు చింతాడ సురేష్, డి.సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు పాపారావు, కసవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎనిమిది మంది ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న 8 మంది విద్యార్థులు అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ మంగళవారం తెలిపారు. ఎంపికైన వారిలో దాసరి శంకరరావు, కోట త్రినాథ్, దారపు ఢిల్లి, అట్టాడ జగదీష్, మహేష్, ఆషిక్ ఉన్నారని అన్నారు. వీరంతా ఈ నెల 29 నుంచి మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో నిర్వహించనున్న శిక్షణలో పాల్గొంటున్నారని తెలిపారు. అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

పనులను పరిశీలిస్తున్న శేషగిరి

ముమ్మరంగా సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలో రాపాక కూడలి వద్ద ఉన్న తాపీ మేస్త్రి కాలనీలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు, ఎంపిటిసి-4 ప్రతినిధి బాడాన శేషగిరి ఆధ్వర్యాన సిసి రోడ్లు, కాలువల నిర్మాణం పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. కాలనీలో ఉపాధి హామీ కింద రూ.16.50 లక్షలతో సిసి రోడ్లు, కాలువలు పనులను చేపడుతున్నారు. సుమారు 40 ఏళ్లుగా కాలనీలో కనీసం రహదారులు, కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఎట్టకేలకు ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో సిసి రోడ్లు, కాలువలు నిర్మించడంతో కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అర్హులకు అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి- నందిగాం

2025 డిఎస్‌సిలో అర్హత సాధించి మెరిట్‌లో ఉద్యోగం పొందని వారికి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాలు గిరిజన ఆశ్రమ స్కూల్‌లో, బిసి గురుకులాల్లో ఖాళీ ఉన్న స్థానాల్లో అతిథి ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి టి.తిరుపతిరావు ఒక ప్రకటనలో కోరారు. డిఎస్‌సిలో ఎస్‌సి నిరుద్యోగ యువత యువకులు అర్హత సాధించినా ఉద్యోగాలు రాలేదని అన్నారు. డిఎస్‌సిని క్వాలీపై డిఎస్‌సిగా గుర్తించాలన్నారు. వీరిలో కొందరికి వయోపరిమితి కూడా దాటే పరిస్థితి ఉందన్నారు.

అక్షయపాత్రను సందర్శిస్తున్న విద్యార్థినులు

'మధ్యాహ్న భోజనం' వరం

ప్రజాశక్తి- నరసన్నపేట

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వరం లాంటిదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరపట్ల పవన్ అన్నారు. వివిధ కారణాలతో ఇంటర్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం తీసుకువచ్చేవారు కాదనీ, దీనివల్ల అనారోగ్య సమస్యలు, రక్తహీనత సమస్యలతో ఇబ్బంది పడే వారిని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ సహకారంతో అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. క్షేత్రస్థాయి శిక్షణలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్ విద్యార్థులను సింగుపురంలోని అక్షయపాత్ర సంస్థ సందర్శనకు మంగళవారం పంపించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, కొన్ని కళాశాలలకు రుచికరమైన, శుచికరమైన భోజనం తయారు చేసి పంపిస్తున్నామని మేనేజర్ అహ్మద్ సంస్థ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. జిల్లా కమిటీ సభ్యులు దుగ్గివలస రాంప్రసాద్ అధ్యాపకులు కొర్రాయి రవి మాట్లాడుతూ కాయగూరలు శుభ్రం చేయడం, వంట సామాన్ల నిల్వ చేయడం, యంత్రాల ద్వారా భోజన వంటకాలు తయారు చేయడం వంటి అంశాలపై సిబ్బంది అవగాహన కల్పించారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

ప్రభుత్వ విప్ అశోక్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ2.73 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నట్టు తెలిపారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చుదిద్దుతామని చెప్పారు. ఎ.ఎస్.పేట, రత్తకన్నలో 15 ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

శంకుస్థాపన చేస్తున్న విప్ అశోక్

కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, తహశీల్దార్ ఎన్.వెంకటరావు, కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పత్రి తవిటయ్య, నందిగాం కోటి, కాళ్ల దిలీప్, ఆశి లీలారాణి, గేదెల శేఖరత్నం, జాని, దట్టి శ్రీను, కొర్రాయి ధర్మరాజు, ఆసి మోహన్ పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ఆర్‌టిసి బస్సు ప్రారంభం

ప్రజాశక్తి- నరసన్నపేట

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని లుకలాం వద్ద మంగళవారం ఆర్‌టిసి బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రతిభకు పదును పోటీలు

కవిటి: విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభకు పదును పెట్టేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని ఎంఇఒలు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ అన్నారు. మండలంలోని నెలవంకలో నిర్వహించిన మండలస్థాయి క్విజ్ పోటీల్లో కుసుంపురం-ఎ ప్రాథమిక పాఠశాల ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, నర్తుపుట్టుగ, కొండిపుట్టుగ ప్రాథమిక పాఠశాలలు ద్వితీయ, తృతీయ స్థానాలు పొందాయి. 70 టీమ్‌లు పాల్గొన్న ఈ పోటీల్లో కుసుంపురం బి.బార్లపుట్టుగ, లండారిపుట్టుగ, బొర్రపుట్టుగ-ఎ, బి, ముత్యాలపేట, పి.కెపాలెం మొదటి పది స్థానాల్లో నిలిచాయి. సర్పంచ్ గౌతమీ కుమార్ మోహన్‌రెడ్డి, వైసిపి నాయకుడు దువ్వు కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యుడు హరికృష్ణ బిసాయి, ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి, శమల్ల రాజబాబు, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న అధికారులు, నాయకులు

వినియోగదారుల హక్కులపై ప్రచారం అవసరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

వినియోగ దారుల హక్కులపై ప్రచారం అవసరంగా పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై.పోలినాయుడు అన్నారు. కళాశాలలో వాణిజ్యశాస్త్రం, అర్థశాస్త్రం విభాగాల ఆధ్వర్యాన జాతీయ వినియోగదారుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుని జాతీయ చట్టం, వాటి అమలు, వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు మోసపోకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తెలియజేశారు. పౌరసరఫరాల అధికారి జి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ వినియోగదారుల్లో చైతన్యం రావాలన్నారు. మోసపూరిత ఆన్‌లైన్ మార్కెట్ లోపాలకి గురి కావద్దని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రదీప్ మాట్లాడుతూ ఎవరైనా వస్తువులను కొనుగోలులో చేపట్టి మోసాలు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలిపారు. కళాశాల అర్థశాస్త్ర విభాగపతి సిహెచ్.రామ్మూర్తి మాట్లాడుతూ వినియోగదారుని చట్టాలు, వాటి ఆవశ్యకత గురించి వివరించారు. వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ఎ.సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి.వెంకటరావు, ఈశ్వరమ్మ, మణికుమార్ పాల్గొన్నారు.

నగరంలోని కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఎపి పౌరసరఫరాల శాఖ, ఆశ్రా ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి సూర్యప్రకాష్, ఆశ్రా ఆర్గనైజేషన్ అధ్యక్షులు గంజి ఎజ్రా, ఆశ్రా ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు అడ్వకెట్ పార్థసారథి, బాలకృష్ణ పట్నాయక్, గేదెల కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి.సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ పిఒ ఎల్.మోహనరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ : ర్యాలీ నిర్వహిస్తున్న కాకినాడ ఆదిత్య విద్యార్థులు

నరసన్నపేట: వినియోగదారులు హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లత అన్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాంతిహేమ, కె.కృష్ణవేణి, తేజోవతి, వాసుదేవరావు, వాసుదేవరావు పాల్గొన్నారు.

బ్యాంకును తరలిస్తే ఊరుకోం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని షళంత్రిలో ఉన్న ఇండియన్ బ్యాంకును తరలించాలన్న అధికారుల ప్రయత్నాలు తీవ్ర వివాదానికి దారితీశాయి. సుమారు 50 ఏళ్లుగా షళంత్రిలో కొనసాగుతున్న బ్యాంకును మండల కేంద్రానికి తరలించాలన్న యత్నాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకు తరలింపు నిమిత్తం ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన బ్యాంకు అధికారులకు గ్రామస్తుల నుంచి చేదు అనుభవం ఎదురైంది. గత రెండు నెలలుగా షళంత్రిలోని ఇండియన్ బ్యాంకును సరుబుజ్జిలి మండల కేంద్రానికి తరలించేందుకు పైరవీలు చేస్తున్నారన్న ఆరోపణలపై గ్రామస్తులు భగ్గుమన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాదారులు అదే గ్రామానికి చెందిన డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణను ఆశ్రయించారు. ఖాతాదారుల అభ్యర్థన మేరకు చైర్మన్ శివ్వాల బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి ప్రజల అభిప్రాయాన్ని తీసుకెళ్లారు. బ్యాంకు తరలించవద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఇండియన్ బ్యాంకు డిప్యూటీ జోనల్ మేనేజర్ శివకుమార్, మేనేజర్ మహేంద్ర సచివాలయ ఆవరణలో గ్రామసభ రూపంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. బ్యాంకు తరలిస్తే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించడంతో డిసిసిబి చైర్మన్ జోక్యం చేసుకున్నారు. ఇటీవల కలెక్టర్‌ను కలిసి బ్యాంకు తరలింపు అంశాన్ని వివరించామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా జోనల్ మేనేజర్‌తో మాట్లాడి బ్యాంకు తరలించవద్దని స్పష్టం చేసినట్లు డిసిసిబి వివరించారు.

నినాదాలు చేస్తున్న బ్యాంకు ఖాతాదారులు

ఘనంగా గణిత దినోత్సవం

ప్రజాశక్తి- అరసవల్లి

పి.ఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్‌లో గణితదినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ని పాఠశాల వ్యవస్థాపకులు, రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో అన్ని సబ్జెక్టులకు సంబంధించి పిల్లలు అనేక రకాల మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. ప్రత్యేక ఆకర్షణగా రోబోటిక్స్ నిలిచింది. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసే విధంగా ఇటువంటి ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి సబ్జెక్టు ఉండే గదికి వెళ్లి పిల్లల తయారు చేసిన మోడల్స్ అన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి వారిని అభినందించారు. ముఖ్యంగా మ్యాథ్స్‌కి సంబంధించి మైండ్ మ్యాపింగ్, ఫిజిక్స్‌కి సంబంధించి మంత్ర స్కోప్, హిందీకి సంబంధించి కాశీవిశ్వనాథ ఆలయం, తెలుగుకు సంబంధించి ద్వాదశ జ్యోతిర్లింగాలు, మహాభారత రచన, ఇంగ్లీష్‌కి సంబంధించి టంగ్ ట్విస్టర్, సోషల్‌కి సంబంధించి సోలార్ సిస్టం ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఎగ్జిబిషన్ తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఎంతోమంది వచ్చి పిల్లల సృజనాత్మక శక్తిని కొనియాడారు. కార్యక్రమంలో బలవాడ మల్లేశ్వరరావు, శ్రీకాంత్, శ్రీదేవి, రమాదేవి, కిమ్మి సంతోష్ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న జగన్మోహనరావు

చీరలు పంపిణీ

కొత్తూరు: మండలంలోని కురిగాంలో ముందస్తు క్రిస్మస్ వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన చింతాడ తేజ మోహన్ సౌజన్యంతో వితంతు మహిళలకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగల వేళ పేద కుటుంబాలకు సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు. అన్ని తరగతి ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, డాక్టర్ పెద్దిన ప్రసన్నకుమార్, సర్పంచ్ ఎల్.భగవాన్‌దాస్ నాయుడు, టిడిపి నాయకులు అగతముడి అరుణ్‌కుమార్, పాత్రుకొండ మోహనరావు, అరుబోలు దశరథరావు, ఎల్.తాతబాబు, పైల లక్ష్మణరావు పాల్గొన్నారు.


చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పరామర్శిస్తున్న కృష్ణచైతన్య

కృష్ణచైతన్య పరామర్శ

నరసన్నపేట : మండలంలోని ఉర్లాం సర్పంచ్ నరసింహమూర్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య మంగళవారం పరామర్శించారు. ఈయన వెంట ఎంపిపి ఆరంగి మురళీధర్, పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.సి.హెచ్.గుప్తా, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖరరావు, జిల్లా అధికార ప్రతినిధి బార్ల వేణు, నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య ఉన్నారు.

పలాసకు చేరిన ట్రై సైకిల్‌యాత్ర

పలాస : కంచిలి మండలం బొర్గాంకు చెందిన వికలాంగుడు నెయ్యిల ప్రసాద్ ఈ నెల 20న ఇచ్ఛాపురం నుంచి తన ట్రై సైకిల్‌పై తిరుపతి యాత్రగా బయలుదేరాడు. ఈ ట్రై సైకిల్ యాత్ర మంగళవారం పలాస చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయానికి ఎంపిడిఒతో ఆర్థరైజేషన్ లెటర్ తీసుకొని బయలుదేరారు.

అభినందిస్తున్న హెచ్ఎం లక్ష్మణరావు

హరిశ్చంద్రపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యాన టెక్కలి ప్రభుత్వ మైదానంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ నెట్‌బాల్ పోటీల్లో హరిచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వీరు 10వ రాష్ట్రస్థాయి సీనియర్ ఇంటర్ జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. వీరు పురుషుల విభాగంలో 8వ తరగతికి చెందిన ఎం.హరికృష్ణ, ఎం.యోగేశ్వరరావు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నూక లక్ష్మణరావు తెలిపారు. వీరు ఈనెల 27 నుంచి రావులపాలెంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు కె.ఏసుబాబుకు, డి.నాగరాజును అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని తాళ్లవలసకు చెందిన వైసిపి నాయకులు, ఎంపిటిసి ప్రతినిధి మీసాల శ్రీనివాసరావు తల్లి అప్పలనర్సమ్మ సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మంగళవారం శ్రీనివాసరావును పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అంతకుముందు అంతిమయాత్రలో లావేరు రణస్థలం ఎంపిపిల ప్రతినిధులు రొక్కం బాలకృష్ణ, పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసిలు మీసాల సీతంనాయుడు, టి.సీతారాం, మాజీ ఎంపిపి దన్నాన రాజానాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

పిల్లల భవిష్యత్‌కు భరోసా కల్పించాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

పిల్లల భవిష్యత్‌కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భరోసా కల్పించాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కిల్లారి నారాయణరావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ డి.సీతారాములు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్న విధానాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలతోపాటు పురుషులూ లైంగిక వేధింపుల బారిన పడుతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రేరేపించబడి అంచెలంచెలుగా అత్యాచారాలకు దారితీస్తున్న పరిణామాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కొంతమంది ఇటువంటివి తల్లిదండ్రుల దృష్టికి వెళ్లినా బయటికి చెప్పుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి విధానాలను విడనాడి ముందుగా సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి బాధ్యులపై చర్యలు తీసుకునే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జి.గోవిందరావు, నిమ్మాడ ఎంపిహెచ్ఇఒ ఎం.కృష్ణారావు, వైద్యాధికారి జి.సురేష్‌కుమార్, కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి వరుణ్, తిలారు పిహెచ్‌సి వైద్యాధికారి అమృత, జిజిహెచ్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ నారాయణరావు

నందిగాం : మాట్లాడుతున్న ఎంపిడిఒ కుమార్ పట్నాయక్

సమయపాలన తప్పనిసరి

కవిటి: సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎంపిడిఒ ఎల్.త్రినాథ్ సూచించారు. మండల కేంద్రంలోని ఒకటి, రెండు సచివాలయాలను మంగళవారం ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి వివిధ సర్వేల ప్రగతి తెలుసుకున్నారు. అదే సమయంలో జరుగుతున్న కౌశలం పరీక్ష తీరును గమనించి సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు.

నందిగాం: మండల పరిషత్ పరిధిలోని లఖిదాసుపురం, దేవలభద్ర, దిమిలాడ సచివాలయాలను ఎంపిడిఒ కుమార్ పట్నాయక్ మంగళవారం సందర్శించారు. సిబ్బంది హాజరు పట్టిక, ఎఫ్ఆర్ఎస్ నమోదును పరిశీలించారు. అలాగే ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వివిధ సర్వేల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కౌశలం పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండల కేంద్రంలో మంగళవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అభ్యుదయ సైకిల్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దోహదపడతాయని తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్‌పండా, ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు, ఎస్ఐపి రమేష్‌బాబు, గొడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ, టిడిపి మండల అధ్యక్షులు నంబాల వెంకటరావు, గిరిజన సంఘ నాయకులు బైరిసింగి దినకర్, బసవ పరమేశ్‌రెడ్డి, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

మాట్లాడుతున్న సుబ్బయ్యనాయుడు

నాణ్యమైన సేవలు అందించాలి

ప్రజాశక్తి- లావేరు

ఎంపికైన వెలుగు సిఆర్‌పిలు స్వయంశక్తి సంఘాలకు నాణ్యమైన సేవలు అందించాలని వెలుగు ఎపిఎం బి.వి.సుబ్బయ్యనాయుడు అన్నారు. వెలుగు కార్యాలయంలో 25 సంఘాలకు తక్కువగా ఉన్న గ్రామ సంఘాలకు ప్రతి పది సంఘాలకు ఇద్దరు లైవ్లీ హుడ్ సిఆర్‌పిలను మంగళవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు క్లస్టర్ సిఆర్‌పిలను ఎంపిక చేశామని, ఇంకా మూడో క్లస్టర్‌ను బుధవారం ఎంపిక చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అవగాహన కల్పించాలన్నారు. మహిళలకు సామాజిక, ఆర్థిక సాధికారతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ఉప కార్యదర్శి భాను, కోశాధికారి కుమారి, ఎల్.సి.నాగరాజు, సిసిలు రమేష్, పెంటయ్య పాల్గొన్నారు.

రగ్బీ జిల్లా జట్టు ఎంపిక

టెక్కలి : ఈ నెల 29, 30 తేదీల్లో కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు జిల్లా జట్టు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొంకాన రామకృష్ణ, పొన్నాడ పార్వతీసమ్ములు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన జిల్లా జట్టు ఎంపికల్లో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్టు తమ ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాడన నారాయణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి- కవిటి

మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పదవీ బాధ్యత కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కపాసుకుద్దికి చెందిన ఇచ్ఛాపురం ఎఎంసి డైరెక్టర్ బడేరాజు జనసేన టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌కు వినతిపత్రం అందజేశారు. కపాసుకుద్ది గ్రామం సముద్రతీరం నుంచి కవిటి–ఈదుపురం ఆర్‌బి రోడ్డును కలుపుతూ మంజూరైన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించేలా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు దరఖాస్తు అందజేయాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న రాజు

పిల్లలను పనిలో పెడితే చర్యలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

చిన్న పిల్లలను పనిలో పెట్టుకుని బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని సహాయక కార్మిక అధికారి పి.విజయకుమార్ హెచ్చరించారు. మండలంలోని పూండిలో వినాయక వాటర్ సర్వీసింగ్ సెంటర్‌లో బాలకార్మి కుడ్ని గుర్తించారు. వెంటనే సంబంధిత యజమాని కర్రి దశరథపై కేసు నమోదు చేశారు. బాల కార్మికుడిని పనిలో పెట్టుకోవడం నేరమని అన్నారు. కనీస వేతనం రూ.13,500 చెల్లించాలని, లేని పక్షంలో యజమానులపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వ్యాపారులు లైసెన్సులు నవీకరించు కుని కార్మిక సంక్షేమ నిధికి డబ్బులు చెల్లించాలని కోరారు.

28న శ్రమ కవనం

అరసవల్లి : ఈనెల 28న విశాఖపట్నం బీచ్ రోడ్‌లో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో శ్రీశ్రీ సాహిత్య వేదికలో శతాధికకవి గాయకులతో శ్రమకవనం కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కేతవరపు శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోరటి వెంకన్న, తెలకపల్లి రవి, గార రంగనాథం, డాక్టర్ బండి సత్యనారాయణ, అట్టాడ అప్పలనాయుడు, నల్లి ధర్మారావు, గంటేడ గౌరునాయుడు తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కవిసమ్మేళనంలో పాల్గొనటానికి కేతవరపు శ్రీనివాసు 9490098811, చీకటి దివాకర్ 94411776882, జి.వి.ఎన్.చలపతి 9440256065 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

మాజీ మంత్రికి కేక్ తినిపిస్తున్న అన్వేష్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పలాస : పలాసలోని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఛాంబర్‌లో వైసిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రత్తి అన్వేష్ ఆధ్వర్యాన మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దువ్వాడ రవి, దువ్వాడ మధు, సిస్టు గోపి, ఎన్.వి.రమణయ్య, ఉంగ సాయికృష్ణ, బత్తిన హేమేశ్వరరావు, దైవ సేవకులు పాల్, పాస్టర్ ఏలీయా, భీమ్ బెహరా పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణాపై నిఘా

ఇచ్ఛాపురం : అక్రమంగా ధాన్యం, బియ్యం తరలింపుపై నిఘా పెట్టామని తహశీల్దార్ వెంకటరావు అన్నారు. ఆంధ్రా–ఒడిశా సరిహద్దు కేంద్రం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ధాన్యం అమ్మకాలు ప్రారంభం కావడంతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలించేందుకు ఎవరైనా ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిహద్దు వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

కిమిడి నాగార్జునను కలిసిన రాము

ప్రజాశక్తి- రణస్థలం

విజయనగరం జిల్లా జిల్లా అధ్యక్షునిగా రెండోసారి కిమిడి నాగార్జునను అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు విజయనగరం డిసిసిబి కార్యాలయంలో బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువ కప్పి సన్మానించారు. టిడిపి బలోపేతానికి నాగార్జున ఎంతో కృషి చేస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టిడిపి రజక సాధికారిత కమిటీ సభ్యులు సోపేటి రామారావు, దమరసింగి మహాలక్ష్మి పాల్గొన్నారు.

నాగార్జునను సన్మానిస్తున్న రాము